ప్రజలను మోసగించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- లిఫ్టుల పేరుతో డబ్బులు దండుకున్న మంత్రి ఉత్తమ్
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

మునగాల, జనవరి 25: ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించి మోసగించిన కాంగ్రెస్ పార్టీ నాయకులను తరిమికొట్టాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. మండల పరిధి మొద్దుల చెరువు స్టేజీ సమీపంలోని రేణుక సహస్త్ర వెంచర్‌లో శనివారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోదాడ నియోజకవర్గానికి చేసిందేమీ లేదని, లిఫ్టుల పేరుతో డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ సర్వేలు చేస్తూ ప్రజలను మరోసారి మోసం చేస్తుందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే గణపవరం, తాడువాయి బ్రిడ్జిలకు నిధులు మంజూరు అయ్యాయని, కాళేశ్వరం నీటితో ఈ ప్రాంతంలో చెరువులను నింపిన ఘనత కేసీఆర్ దక్కుతుందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు మారవని అన్నారు. కార్యకర్తలే పార్టీకి బలం, బలగం అని, కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యపరుస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. త్వరలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, తన వంతు సహకారం అందిస్తానని, కోదాడ గడ్డపై తిరిగి గులాబీ జెండాను ఎగరేస్తానని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు తొగరు రమేశ్, సుంకరి అంజయ్‌కుమార్, కందిబండ సత్యనారాయణ, వెంకట్‌రెడ్డి, ప్రదీప్, కోల ఉపేందర్, రామిరెడ్డి, ఎస్‌కే.సైదా, లింగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌పై కేసు నమోదు చేయాలని ధర్నా

ధర్నా చేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ అప్పిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

నేరేడుచర్ల, జనవరి 25: నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు శనివారం రాత్రి పట్టణంలోని కోదాడ రహదారిపై ధర్నా చేశారు. పెండింగ్‌లోని బిల్లుల కోసం కమిషనర్‌ను కలిసిన డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డిని అసభ్య పదజాలంతో దూషించారని ఆరోపించారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేసిన పనులకు రావాల్సిన బిల్లుల కోసం శనివారం సాయంత్రం కమిషనర్‌ను కార్యాలయంలో కలిశానని, అప్పటికే మద్యం తాగి ఉన్న కమిషనర్ చెప్పడానికి వీలులేని భాషలో దుర్భాషలాడి, చంపుతానని బెదిరించాడని ఆరోపించారు. కమిషనర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెళ్లగా ఎస్ఐ కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. కమిషనర్‌పై తక్షణమే కేసు నమోదు చేయాలని, తనకు న్యాయం జరిగే వరకు ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయ నాయుడు, బీఆర్ఎస్ నాయకులు ఇంజమూరి రాములు, వినాయకరావు, రామస్వామి, భరత్, చిట్యాల శ్రీను, భాస్కర్, చిన లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఉర్సు

దర్గాలో పూజలు చేస్తున్న భక్తులు

పాలకవీడు, జనవరి 25: మండలంలోని జాన్‌పహాడ్ దర్గా వద్ద మూడు రోజుల పాటు నిర్వహించిన ఉర్సు శనివారంతో ముగిసింది. శుక్రవారం లక్షకు పైగా భక్తులు పోటెత్తగా, శనివారం సైతం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సైదులు బాబా సమాధుల వద్ద చాదర్లు సమర్పించి పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలువురు భక్తులు నాగదేవత పుట్ట వద్ద పాలు, గుడ్లు సమర్పించారు. గంధం అందని భక్తులు ఆలయ ముజావర్ జాని గృహంలో ఉన్న గంధాన్ని స్వీకరించారు. కాగా, ఉర్సుకు భారీగా భక్తులు హాజరుకావడంతో దర్గా పరిసరాలు, వీధులన్నీ చెత్తతో నిండిపోయాయి. దీంతో రెవెన్యూ, పంచాయతీ అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులను చేపట్టారు. 22 గ్రామ పంచాయతీలకు సంబంధించిన కార్యదర్శులు ఆయా పంచాయతీల సిబ్బందితో పాటు తాత్కాలిక సిబ్బందిని ఏర్పాటు చేసి చెత్త తొలగింపు పనులు చేపట్టారు.

'పదవిలో లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉండాలి'

కోదాడ మున్సిపాలిటీ పాలకవర్గం వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడ, జనవరి 25: పదవిలో ఉన్నా, లేకున్నా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందించాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి అన్నారు. కోదాడ మున్సిపల్ పాలకవర్గం వీడ్కోలు సమావేశం శనివారం పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్‌హాల్‌లో చైర్మన్ సామినేని ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకవర్గాన్ని ఎమ్మెల్యే సన్మానించి మాట్లాడారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పాలకవర్గం ఐదేళ్ల పాటు ఎంతో కృషి చేసిందని కొనియాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కమిషనర్ రమాదేవి, పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి శంకుస్థాపన..

టీయూఎఫ్‌డీసీ నిధులు రూ.6 కోట్లతో కోదాడలో నూతన మున్సిపాలిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు.
జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327012-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన తీరులో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ: 9182777626	నల్లగొండ: 9182777635	దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059	సూర్యాపేట: 9182777630	భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059	కోదాడ: 9182777630	తొలుపులి: 9182777638

గ్రామాల్లో గందరగోళం తలెత్తకుండా చూడాలి

- నేడు నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభం
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, జనవరి 25: రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డు పథకాలను ఆదివారం ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శనివారం జిల్లా , మండల స్థాయి అధికారులతో వెబ్‌ఎక్స్ ద్వారా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎలాంటి గందరగోళం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఒక్కో పథకానికి ఒక బృందం ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రేషన్‌కార్డులకు తాసీల్దార్, ఇందిరమ్మ ఇండ్లకు ఎంపీడీఓ, రైతు భరోసాకు వ్యవసాయాధికారి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు ఎంపీఓ నేతృత్వం వహించాలని సూచించారు. మండల ప్రత్యేకాధికారి కార్యక్రమానికి పూర్తి బాధ్యత వహించాలని ఆదేశించారు. గ్రామాలకు వెళ్లే ముందు ఆయా పథకాల లబ్ధిదారుల జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని, వంద శాతం అర్హులు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌డీఓ అప్పారావు, సీపీఓ కిషన్, అధికారులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు పరేడ్ గ్రౌండ్ ముస్తాబు

పరేడ్‌ను పరిశీలిస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేట, జనవరి 25: గణతంత్ర వేడుకలకు సూర్యాపేట పోలీస్ పరేడ్ గ్రౌండ్ ముస్తాబైంది. ఆదివారం ఉదయం 8.55 నిమిషాలకు జాతీయ పతాకానికి పోలీస్ వందన సమర్పణ చేయనున్నారు. 9 గంటలకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. 9.05 గంటలకు జాతీయ గీతాలపన, 9.07 నిమిషాలకు కలెక్టర్ సందేశం ఇవ్వనున్నారు. 9.20 నిమిషాలకు స్వాతంత్ర్య సమరయోధులు, అతిథుల పరిచయ కార్యక్రమం, 9.30 నిమిషాలకు విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, 10 గంటలకు ప్రశంసా పత్రాల పంపిణీ, 10.30 నిమిషాలకు స్టాల్స్ సందర్శన, 11 గంటలకు కార్యక్రమ ముగింపు జరగనుంది. కాగా, అంతకు ముందు ఉదయం 8 గంటలకు కలెక్టరేట్‌లో కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. అక్కడ నుంచి నేరుగా పరేడ్ గ్రౌండ్‌కు వెళ్లనున్నారు. ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి పరేడ్ గ్రౌండ్‌కు వెళ్లనున్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

సూర్యాపేట టౌన్: పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను ఎస్పీ సన్ ప్రీత్‌సింగ్ శనివారం పరిశీలించారు. వేడుకలకు వచ్చే పౌరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

పటిష్ట భద్రత

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో పోలీస్ సెక్యూరిటీ సిబ్బంది శనివారం తనిఖీలు నిర్వహించారు. హైటెక్ బస్టాండ్, కొత్త బస్టాండ్, పాత బస్టాండ్‌తో పాటు ఫ్లై ఓవర్, పాత భవనాలు, రద్దీ ప్రదేశాలు, పరేడ్ గ్రౌండ్‌కు వచ్చే రోడ్డు మార్గాలను తనిఖీ చేశారు. గణతంత్ర వేడుకలకు హాజరుకానున్న అతిథులు, అధికారులు, విద్యార్థులు, పౌరులు, ప్రజాప్రతినిధుల రక్షణలో భాగంగా తనిఖీలు నిర్వహించినట్లు సెక్యూరిటీ సిబ్బంది వెల్లడించారు.

జాతరలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు : డీఎస్పీ

ఆలయ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ రవి, సిబ్బంది

చివ్వెంల, జనవరి 25: పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని డీఎస్పీ రవి పేర్కొన్నారు. శనివారం లింగమంతుల స్వామి ఆలయ ప్రాంగణాన్ని సీఐలు, ఎస్ఐలతో కలిసి సందర్శించి మాట్లాడారు. ఫిబ్రవరి 16 నుంచి 20వ తేదీ వరకు జరుగనున్న జాతరకు సంబంధించి భక్తుల కోసం పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే నెల 2వ తేదీన జరుగనున్న దిష్టిపూజ కార్యక్రమానికి బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. డీఎస్పీ వెంట రూరల్ సీఐ రాజశేఖర్,టౌన్ సీఐ వీర రాఘవులు, రఘువీర్‌రెడ్డి, తాసీల్దార్ కృష్ణయ్య, చివ్వెంల ఎస్ఐ మహేశ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థులు

నడిగూడెం, జనవరి 25: మండల కేంద్రంలోని శ్రీసాయి పబ్లిక్ స్కూల్‌లో స్వపరిపాలన దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, అధికారులు, ప్ర జాప్రతినిధుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బుస్సా సులోచన, కరస్పాండెంట్ మహేశ్, ఉపాధ్యాయులు వీరయ్య, సైదులు, హర్ష, రాంబాబు, రమ్య, మల్లిక, రజియా, లక్ష్మి, వైదేహి, జ్యోతి, నాగమణి, త్రివేణి, విమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఓవరాల్ చాంపియన్‌గా మహిళా పాలిటెక్నిక్ కళాశాల

షీల్డులతో మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు

సూర్యాపేట అర్బన్, జనవరి 25: నాగార్జునసాగర్‌లో ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ క్రీడా పోటీల్లో జిల్లా కేంద్రంలోని మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు ఓవరాల్ చాంపియన్‌షిప్ గెలుచుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుజాత తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. 45 మంది విద్యార్థినులు పాల్గొని రన్నింగ్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీల్లో ప్రతిభ చూపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటేశ్వరరావు, రాజేశ్వరరావు, వజ్రయ్య, రుబీనా, మధుబాబు, మానస, సంతోశ్‌కుమార్, రవీందర్ కుమార్, రమాజ్యోతి, సరిత, సుజాత పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

పెన్‌పహాడ్: అనాజిపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న మోడల్ స్కూల్ విద్యార్థులు

సూర్యాపేట, జనవరి 25: జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. చింతలపాలెం, నేరేడుచర్ల, కోదాడ రూరల్, నూతనకల్, తిరుమలగిరి, మునగాల, మద్దిరాల, సూర్యాపేట అర్బన్, పెన్‌పహాడ్, ఆత్మకూర్.ఎస్, హుజూర్‌నగర్, తుంగతుర్తి, నాగారం మండలాల్లో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీలు, ప్రతిజ్ఞలు చేశారు. విద్యాలయాల్లో వ్యాస రచన పోటీలు నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు చేపట్టారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం వంటిదని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తెలిపారు.ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైందని అన్నారు.

'ప్రజలను మభ్యపెట్టడానికే గ్రామసభలు'

అర్వపల్లి, జనవరి 25: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలను మభ్యపెట్టడానికి సీఎం రేవంత్‌రెడ్డి గ్రామసభల పేరిట డ్రామా ఆడుతున్నారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్ విమర్శించారు. కాలయాపన కోసమే కొత్త దరఖాస్తుల ప్రక్రియకు తెరలేపారని అన్నారు. జాబితాల్లో అర్హుల పేర్లు లేకపోవడంతో గ్రామగ్రామాన అధికారులకు ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమైందని పేర్కొన్నారు. దరఖాస్తుల పేరిట దగా చేయడం తప్ప ఏడాది పాలనలో కాంగ్రెస్ చేసిందేమీ లేదని మండిపడ్డారు.

'అర్హులకు సంక్షేమ పథకాలను వర్తింపజేయాలి'

మద్దిరాల, జనవరి 25: అర్హులకే సంక్షేమ పథకాలను మంజూరు చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు శనివారం తాసీల్దార్ అమీన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు వడ్డాణం కిరణ్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ నాయకుల ప్రమేయం ఉండొద్దని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలుపర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంగూరి రమేశ్, వల్లపు అశోక్, వెలుగు రమేశ్, కోడి వెంకటేశ్వర్లు, పెద్దూరి తులసీదాస్, జలగం ఉపేందర్, నితిన్‌రెడ్డి, రామ్మూర్తి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బడి బయటి పిల్లల సర్వే

నూతనకల్, జనవరి 25: నూతనకల్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో శనివారం బడి బయటి పిల్లల సర్వే నిర్వహించారు. సీఆర్పీ జానకిరాములు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి పిల్లల వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 6 నుంచి 14 సంవత్సరాల వయసున్న పిల్లలు బడిలోనే ఉండాలని, పనులకు పంపించకూడదని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంపుతో పాటు బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

అంబేద్కర్ చిత్రపటాల పంపిణీ

అంబేద్కర్ చిత్రపటాలను పంపిణీ చేస్తున్న జై భీమ్ సంఘం సభ్యులు

ఆత్మకూర్.ఎస్, జనవరి 25: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని తుమ్మలపెన్‌పహాడ్ గ్రామంలో జై భీమ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కుమ్మరి కరుణాకర్, బొల్లెద్దు వెంకన్న, గోనె నాగయ్య, గోనె సాగర్, బాదె భిక్షం, చెవుల నాగరాజు, సల్వాది రాజు, కుమ్మరి అంజయ్య పాల్గొన్నారు.

పాఠశాలకు రూ.25 వేల విరాళం

మద్దిరాల, జనవరి 25: అంకితం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని మామిండ్లమడవ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రానికి మాజీ సర్పంచ్ మల్లు ఉమామహేశ్వరి, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మల్లు ఉపేందర్‌రెడ్డి తమ మనవడు అద్వైత్ తొలి జన్మదిన కానుకగా శనివారం రూ. 25 వేలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా దాతలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నవిల జ్యోత్స్న, అంగన్‌వాడీ టీచర్ మైబు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అంకితం ఛారిటబుల్ ట్రస్ట్ జాయింట్ సెక్రటరీ మల్లు కపోతరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పశువైద్యశాలకు ఎలక్ట్రికల్ స్టవ్ వితరణ

హుజూర్‌నగర్ రూరల్: మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో గల పశువుల వైద్యశాలకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ దేశ్‌ముఖ్ శనివారం ఎలక్ట్రికల్ స్టవ్‌ను వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యురాలు ప్రమీల, గ్రామస్తులు యరగాని భిక్షం, నాగేశ్వరరావు, వెంకన్న, సోమగాని నరేశ్ పాల్గొన్నారు.

ఖైదీల హక్కులను పరిరక్షించాలి : జిల్లా ప్రధాన న్యాయమూర్తి

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్యామ్‌శ్రీ

సూర్యాపేట లీగల్, జనవరి 25: ఖైదీల దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేటలోని ఉప కారాగారాన్ని సూర్యాపేట న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్యామ్‌శ్రీ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఖైదీల హక్కులను న్యాయమూర్తులు, న్యాయవాదులు, జైలు అధికారులు పరిరక్షించాలని అన్నారు. వారికి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని, జైలు మెనూ ప్రకారం మంచి భోజన సదుపాయాలు ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.శ్రీవాణి, సూర్యాపేట సీనియర్ సివిల్ జడ్జి పర్వీన్ కౌసర్, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి రజిత, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్.అపూర్వ రవళి, జైలు సూపరింటెండెంట్ కె.సుధాకర్‌రెడ్డి, డిఫెన్స్ కౌన్సిల్ సత్యనారాయణపిళ్లె, వెంకటరత్నం, ప్రవీణ్‌కుమార్, పి.వాణి తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్సు

సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి సురేశ్

హుజూర్‌నగర్, జనవరి 25: హుజూర్‌నగర్‌లోని సబ్ జైలులో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ ఇన్‌ఛార్జి సీనియర్ సివిల్ జడ్జి సురేశ్, జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ.. జైలులో ఖైదీలకు విద్య, వైద్యం, భోజన, వసతి సదుపాయాలు ఉంటాయని, అవి ఖైదీలకు సక్రమంగా చేరకపోతే వెంటనే న్యాయమూర్తికి దృష్టికి తీసుకురావాలని తెలిపారు. స్వతహాగా న్యాయవాదిని ఏర్పాటు చేసుకోలేని ఖైదీలకు న్యాయ సేవాధికార సంస్థ తరపున ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్, కోదాడ బార్ అసోసియేషన్ల సభ్యులు ప్రదీప్తి, దీపిక, హేమలత, దుర్గా, శిల్ప, కాంత్రి, యాదగిరి, నగేశ్, కాల్వ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థినులకు అవగాహన

విజేతలకు బహుమతులను అందజేస్తున్న దృశ్యం

కోదాడ రూరల్, జనవరి 25: పట్టణ పరిధి బాలాజీ నగర్‌లోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలు, భద్రతా నియమాలపై శనివారం విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి సురేశ్ మాట్లాడుతూ.. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలను పాటించడంతో పాటు ఇతరులకు తెలియజేయాలని కోరారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు ఎస్‌కే.రాజమహ్మద్, కె.శ్రీనివాస్, ఎస్‌కే.జిలానీ, అసిస్టెంట్ ఎంవీఐ సతీశ్‌కుమార్, సంపత్‌గౌడ్, వార్డెన్ నాగజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఎన్నిక

జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం

సూర్యాపేట టౌన్, జనవరి 25: సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీని శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గడ్డం డేవిడ్‌రాజు(హుజూర్ నగర్), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దుర్గం ప్రభాకర్(సూర్యాపేట), ఉపాధ్యక్షులుగా జి.ఆర్.అ బ్రహం(కోదాడ), జాటోతు డేవిడ్‌రాజు, అన్నెపాక రవికాంత్, ప్రధాన కార్యదర్శిగా వి.పి.దానియేలు(తుంగతుర్తి), కోశాధికారిగా రెమిడాల రూబెన్(సూర్యాపేట), కార్యవర్గ సభ్యులుగా పీటర్, జోసెఫ్, సామేల్, సహ కార్యదర్శులుగా మాతండి నెహెమ్యా, రాజ్‌కుమార్, బాబు రావు, సైమన్, ఏర్పుల క్రిస్టోఫర్, వి.ఫిలిప్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ గౌరవాధ్యక్షుడు సాల్మన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ బీఎల్ఓలకు ప్రశంసాపత్రాలు

ఉత్తమ బీఎల్ఓలుగా ప్రశంసాపత్రాలు అందుకున్న అంగన్‌వాడీ టీచర్లు

తుంగతుర్తి, జనవరి 25: జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలానికి చెందిన పలువురు అంగన్‌వాడీ టీచర్లు శనివారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతులమీదుగా ఉత్తమ బీఎల్ఓలుగా ప్రశంసాపత్రాలను అందుకున్నారు. వెంపటి, గొట్టిపర్తి, అన్నారం, గానుగబండ అంగన్‌వాడీ టీచర్లు దేవరపు ఉమామహేశ్వరి, చింతకుంట్ల రజిత, చంద్రకళ, కుంచాల మంగమ్మ, బింగి శోభ ప్రశంసాపత్రాలను అందుకున్నారు. అదేవిధంగా మండల కేంద్రం త